తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

పేజీలు : 08 | శనివారం
13 డిసెంబర్ 2025

Follow :



# ఆరోగ్యం అందరి ప్రాథమిక హక్కు

### సీనియర్ సివిల్ జడ్జి వింద్యానాయాక్
### పథకాల మీద అవగహన కల్పించిన
### జూనియర్ సివిల్ జడ్జి అవినాష్




**నారాయణపేట డిసెంబర్ 12(జనం సాక్షి):** ఆరోగ్యం అందరి ప్రాథమిక హక్కు అని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింద్యానాయక్ అన్నారు.నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వింధ్య నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ.అవినాష్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగాన్యాయమూర్తులు మాట్లాడుతూ . ఆరోగ్యం అనేది అందరి ప్రాథమిక హక్కు, పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందాలి, దీనినే "అందరికీ ఆరోగ్యం" యూనివర్సల్ హెల్త్ కవరేజ్ అన్నారు. ప్రతి సంత్సరం డిసెంబర్ 12న యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే ని ఈ రోజు జరుపుకుంటాం అన్నారు. ఈ రోజు మన లక్ష్యం ఒక్కటే: ఆర్థిక ఇబ్బం దులు లేకుండా అందరికీ నాణ్యమైన వైద్యం అందిం చాలి, "నా ఆరోగ్యం – నా హక్కు" అనే నినాదంతో ముందుకు సాగుదాం అని సూచించారు. అందరికీ సంపూర్ణ ఆరోగ్యం, సురక్షి తమైన భవిష్యత్తు అందించేం దుకు మన వంతు కృషి చేద్దాం అని కోరారు. భారత దేశంలో ఆరోగ్య బీమా, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రైవేట్ రంగాన్ని కలుపుకొని పోవడం ద్వారా అందరికీ ఆరోగ్యం అందించవచ్చనీ అన్నారు. సుశిక్షితులైన వైద్య సిబ్బంది, మందులు, సౌకర్యాలు అందు బాటులో ఉంచి, ప్రజలపై ఆర్థిక భారం తగ్గించలన్నారు. టీబీ, డెంగ్యూ వంటి వ్యాధు లు ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వారిని ఎక్కువగా బాధిస్తాయనీ. ఈ వ్యాధుల నివారణకు, ప్రజారోగ్య వ్యవ స్థను బలోపేతం చేయాలన్నారు. అనారోగ్యం వచ్చినప్పుడు, వైద్య ఖర్చుల భారం వల్ల ఏ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకూడదనీ అన్నారు. గవర్నమెంట్ నుంచి వచ్చే స్కీమ్స్ గురించి వివరించారు. అందరికీ ఉచిత లేదా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడం మన లక్ష్యం అన్నారు.ప్రజారోగ్య వ్యవస్థ బలంగా ఉంటేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిచెందుతుందన్నారు. సుశిక్షితులైన వైద్య సిబ్బంది ని, అత్యాధునిక వైద్య సదు పాయాలను అన్ని వేళలా అందుబాటులో ఉంచాల న్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య వ్యత్యాసం ఉండకూడదని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లో కూడా ఉందనీ పరిశుభ్రత, మంచి అలవాట్లు పాటించ డం ద్వారా వ్యాధులను నివారించుకోవచ్చుకావచ్చని సూచించారు. ప్రజారోగ్య వ్యవస్థ పటిష్ఠంగా ఉంటే, మిగతా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించవచ్చు అని తెలిపారు.

సాధారణ చికిత్స లతో పాటు అత్యవసర సేవలనూ పటిష్ఠపరచే దిశగా వైద్య వ్యవస్థలను అభివృద్ధి చేసుకుంటేనే అందరికీ ఆరోగ్య భద్రత కల్పించలి. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందుతుందని అన్నారు.అందరం కలిసి ఆరోగ్యకరమైన, సంపన్నమైన భారతదేశాన్ని నిర్మిద్దాం అని పిలుపునిచ్చారు. 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయము పొందావోచ్చనని తెలిపారు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం పోక్సో సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కే.సురేష్ పబ్లిక్ కే.లక్ష్మిపతి గౌడ్, విజయ్ కుమార్, అశోక్ కుమార్, ఎచ్ సి.వి.కుర్మన్న డాక్టర్.ఎస్.బాలాజీ రావు, ఆర్.ఎం.ఓ పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో సమాజ స్ఫూర్తి కోసం వాయిస్ 4

**నారాయణపేట డిసెంబర్ 12(జనం సాక్షి):** విద్యార్థుల్లో సమాజ స్ఫూర్తి కల్పించడం కోసం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలతో ప్రతి సంవత్సరం వాయిస్ 4 గర్ల్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ నారాయణపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ దేవసేన తెలిపారు. శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఇది 3 భాగాలుగా విభజించడం జరుగుతుందనీ తెలిపారు. ఒకటి పరిచయ్,రెండు దిశ,మాడు సఖీపీర్ గా ఉంటాయని అన్నారు.పరిచయ్ లో విద్యార్థులు పదవ తరగతి తరువాత వాళ్ళ గోల్స్ సాధించడంలో దృష్టి పెడతారని అన్నారు. దిశ ఇందులో విద్యారులు విద్యా, భవిష్యతు ప్రణాలిక, అంగం , లైంగికత, పోషణ, మానసిక ఆరోగ్యం వివిధ నైపుణ్యాలు నేర్చుకోవడం ప్రారంభిస్తారన్నారు.లీడర్ వుండవలసిన అంతల గురించి నేర్చుకోని సఖీవేర్ లో విద్యార్థులు ఒక నాయకులుగా వారు నేర్చుకున్నది ఇతర తరగతుల విద్యార్థులకు నేర్పి అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం 10 రోజులు కొనసాగుతుందనీ తెలిపారు. ఇది విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందనీ. సమాజంలో ధైర్యంగా నిలబడే స్ఫూర్తి విద్యార్థులకు కలుగుతుందన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### గతంలో చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయండి
### సర్పంచ్ అభ్యర్థి మంతూర్ స్వప్న శశి కుమార్





**మునిపల్లి, డిసెంబర్ 12 (జనంసాక్షి) :** తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని భూసా రెడ్డి పల్లి సర్పంచ్ అభ్యర్థి మంతూర్ స్వప్న శశికుమార్ అన్నారు. రెండవ దశ ప్రచారానికి చివరి రోజు అయిన శు క్రవారం గ్రామంలో మహిళలతో కలిసి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ సర్పంచు అభ్యర్థిగా తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ... గతంలో సర్పంచిగా ఉన్నా రోజులో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశానని తెలిపారు. ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సహకారంతో కోట్ల రూపాయల నిధులు వెచ్చించి గ్రామంలో అంతర్గత రోడ్లు, మురుగు కాలువల లాంటి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మరోసారి ఆదరించి సర్పంచిగా అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వపరంగా అందించే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి లాంటివి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ప్రచారంలో నాయకులు శశి కుమార్, బండారి పాండు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మొదటి విడత ఎన్నిక

### రెండవ, మూడవ విడత ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి
### టీం వర్క్ తో అన్ని శాఖల సమన్వయంతో
### విజయవంతంగా మొదటి విడత పోలింగ్
### మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 ( జనం సాక్షి):** టీం వర్క్ తో అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా మొదటి విడత ఎన్నికలు సజావుగా ముగిసిందని...ఈ నెల 14,17 వ తేదీన జరిగే రెండు, మూడవ విడత ఎన్నికలను కూడా అదే రీతిలో జరిగేలా పని చేయాలనీ... జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. రెండవ, మూడవ విడత ఎన్నికల నిర్వహణ మీద ఎంపీడీవో, తహసీల్దార్, , ఇతర పోలింగ్ అధికారులతో కలెక్టర్ శుక్రవారం గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.టీం వర్క్ తో అన్ని శాఖల సమన్వయంతో పనిచేశారని, మొదటి విడత పోలింగ్ విజయవంతంగా పూర్తి చేసుకోవడానికి సహకరించిన అన్ని శాఖల సిబ్బందికి ముఖ్యంగా విద్యాశాఖ నుండి పెద్ద ఎత్తున పాల్గొన్న టీచర్లకు జిల్లా పంచాయతీ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ఇదే స్ఫూర్తితో రెండవ, మూడవ విడత పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను సరిగ్గా నిర్వహించాలని..చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణి జరగాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని, ఓటింగ్ కి సంబందించి ఇచ్చే నివేదిక లన్ని పూర్తి సమాచారం తో ఉండాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు..కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్త గా జరగాలని..వేగవంతం గా జరిగేందుకు అవసరమగు సిబ్బంది ని నియమించుకోవాలన్నారు.ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా వెంటనే అయిపోవాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ, మండల స్పెషల్ అధికారులు సమన్వయముగా పని చేసి పోలింగ్ ప్రశాంత వాతావరణం లో జరిగేలా కృషి చేయాలన్నారు.



## బీజేపీ మండల అధ్యక్షుడిని సన్మానించిన డీకే అరుణ

**రాజాపూర్, డిసెంబర్ 13(జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో రంగారెడ్డిగూడ బీజేపీ సర్పంచ్ గా రేవతి, వార్డు సభ్యులు మమత, మహేష్ లు గెలుపొందిన సందర్భంగా మండల అధ్యక్షుడు ఆనంద్ ను పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి లక్ష్మీనారాయణ , బైరమోని అంజయ్య , కుమ్మరి శేఖర్ , యాదగిరి గౌడ్ , నారాయణ , వెంకటేష్ రమేష్, సుధాకర్ , అంజయ్య, బాలయ్య , రమేష్ సురేష్ పాల్గొనడం జరిగింది.

## బీఆర్ఎస్‌లో చేరిన పలువురు



**ఖిల్లా ఘనపురం, 12 డిసెంబర్ (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రానికి కేంద్రానికి చెందిన ఒకటోవా వార్డు, రెండవ వార్డు సభ్యులు చార్కా మహేందర్, చార్కా గంగా లు గురువారం జరిగిన స్థానిక సంస్థల మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో స్వసంత్ర అభ్యర్థులుగా పోటీ పడి ప్రత్యార్థులపై విజయం సాధించారు కాగా శుక్రవారం వరపర్తిలో మాజీ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం వార్డు సభ్యులు మాట్లాడుతూ బిఆర్ఎస్. తోనే అభివృద్ధి జరుగుతుంది అని కాళ్లబోలు మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కీ మద్దతు ఇవ్వమని తెలిపారు. ఈ కార్యక్రమం లో గట్టు యాదవ్, పసుల రమేష్ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, మాజీ జాడ్పిటీసి సామ్య నాయక్, వార్డు సభ్యులు చిన్న ఆంజనేయులు గౌడ్, పోలిశెట్టి ప్రతాప్, కుర్మయ్య,శంకర్,నందిమల్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా సర్పంచ్‌గా ఆగారం పద్మమ్మ



**ఖిల్లా ఘనపురం, 12 డిసెంబర్ (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం స్థానిక సంస్థల మొదటి విడత ఎన్నికల సందర్భంగా గురువారం జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థి ఆగారం పద్మమ్మ ప్రత్యార్థులపై 1298 ఓట్ల అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. అనంతరం ఆగారం పద్మమ్మ గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థి గా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేస్తూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని అవినీతి రహిత పాలనా చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమం లో ఆగారం ప్రకాష్, విజయ్ కుమార్, గంజాయి రమేష్, మునుగాలా బాబు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పల్లె పోరు..
## మండల సర్పంచులు వీరే

**ఉర్కొండ డిసెంబర్ 12 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో తొలి విడత సర్పంచ్ ఎన్నికలలో భాగంగా 16 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. రాం రెడ్డి పల్లి, గుండ్ల గుంటపల్లి ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. ఈ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచుల వివరాలు ఇలా ఉన్నాయి. ఉరుకొండ - మ్యకల మంజుల(బిఆర్ఎస్), ఊరుకొండ పేట అబ్దుల్ రషీద్ ( కాంగ్రెస్ ), నర్సంపల్లి - శైలజ( కాంగ్రెస్ ),గుండ్లగుంటపల్లి- రమేష్ నాయక్ ( కాంగ్రెస్),జకినాలపల్లి - కదిరే శేఖర్ యాదవ్ ( బి ఆర్ఎస్), ఇప్పాపహాడ్ - బెక్కెరి సునీత రెడ్డి( కాంగ్రెస్ ), బొమ్మరాజు పల్లి-చెరుకు తిరుపతమ్మ( ఇండిపెండెంట్), జగబోయినపల్లి - సోని( కాంగ్రెస్) , రామ్ రెడ్డి పల్లి - ఓర్సు అలివేల( బిజెపి), ముచ్చర్లపల్లి - వినిత రెడ్డి(కాంగ్రెస్), రాచాల పల్లి - మాదుగుల మహేష్( కాంగ్రెస్), మాదారం - చిక్కొండ మల్లేష్ ( టిఆర్ఎస్ ), గుడి గాని పల్లి - రుక్మారెడ్డి ( కాంగ్రెస్), రేవల్లి - బంగారు (కాంగ్రెస్ ), తిమ్మన్నపల్లి - పాతర్ల రేణమ్మ (కాంగ్రెస్) గెలిచారు.

# హోరాహోరీ పోటీలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు

**సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 12 (జనంసాక్షి)**







సంగారెడ్డి, కంది మండలంలోని స్థానిక సంస్థల గ్రామపంచాయతీ లో ఎన్నికల్లో సంగారెడ్డి మండలంలోని 11 గ్రామా పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు హోరా హోరీ ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించారు. కంది మండలంలోని 22 గ్రామా పంచాయతీలకు ఒక గ్రామ పంచాయతీ ఏకగ్రీవం ఒక 21 గ్రామపంచాయతీకి ఎన్నికలు జరగడంతో 21 గ్రామపంచాయతీ అభ్యర్థులు విజయం సాధించారు. సంగారెడ్డి మండలంలోని 11 గ్రామపంచాయతీలకు, 7 కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిలు విజయం సాధించారు, 2 రెండు గ్రామపంచాయతీలో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు, 2 రెండు గ్రామపంచాయతీలు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. కంది మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 12 మంది అభ్యర్థులు విజయం సాధించారు, టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 6 అభ్యర్థులు విజయం సాధించారు, స్వతంత్ర అభ్యర్థులు 4 గ్రామపంచాయతీలో విజయం సాధించారు.

## జవహర్ నవోదయ పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు



**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 12వ (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో జరగనున్న జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ పరీక్ష 2026 కోసం మొత్తం 4 పరీక్ష కేంద్రాలు ఉన్నట్లు ఆ కేంద్రాల దగ్గర 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు చేస్తున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో మౌంటెశ్వరి రెసిడెన్షియల్ హై స్కూల్, అలంపూర్,ప్రాక్టీసింగ్ హై స్కూల్ గద్వాల, గర్ల్స్ హై స్కూల్ గద్వాల, బాయ్స్ హై స్కూల్ గద్వాలలో ఈనెల 13న ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు పరీక్షా కేంద్రాల చుట్టూ సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ 2023ను అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. నిబంధనలను ఉల్లంఘించే ఎవరిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుని, శిక్షార్హులుగా పరిగణిస్తామని ఎస్పి ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు.

# గీతంలో ‘రక్షణ సాంకేతికతలో పురోగతి’పై చర్చ

### ఈనెల 18-19 తేదీలలో నిర్వహణ
### ముఖ్య అతిథిగా ఐఐటీహెచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్

**పటాన్చెరు డిసెంబర్ 12(జనంసాక్షి) :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈనెల 18-19 తేదీలలో అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతలో పురోగతి అనే అంశంపై రెండు రోజుల జాతీయ చర్చాగోష్టిని నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని కార్యక్రమ నిర్వాహకురాలు (కన్వీనర్) ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతిక పరిజ్ఞానాలలో ఉద్భవిస్తున్న ధోరణులు, ఆవిష్కణలు, సహకార అవకాశాలను చర్చించడానికి నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తలను ఒకచోట చేర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రొఫెసర్ ప్రీతి వివరించారు. ఐఐటీ హైదరాబాదులోని డీఆర్ డీవో-పరిశ్రమ-విద్యా సంస్థ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (డీఐఏ సీవోఈ) డైరెక్టర్ డాక్టర్ జి. రామగురు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలియజేశారు. ఈ సెమినార్ ప్రారంభోత్సవంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి. రామశాస్త్రి తదితరులు పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు.

# విజయవంతమైన జాతీయ స్థాయి వర్క్‌షాప్

### విద్యార్థులు భవిష్యత్తులో మంచి పరిశోధకులుగా ఎదగాలి : వర్క్‌షాప్ చైర్మన్ డాక్టర్ పి రాములు



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12(జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెంలో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఆటోనమస్ కళాశాలలో ఐక్యూఏసీ మరియు లైబ్రరీ సైన్స్ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రాములు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన “భారతీయ జ్ఞాన వ్యవస్థ (ఐకెఎస్) ఆధునిక విద్య మరియు పరిశోధనల్లో ఐకెఎస్ యొక్క ప్రాధాన్యం, ఉన్నత విద్యలో ఐకెఎస్ ఏకీకరణ” అనే అంశాలపై జరిగిన ఒక్కరోజు జాతీయ వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది. కార్యక్రమాన్ని పూజా కార్యక్రమంతో ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్‌కు ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ రిసోర్స్ పర్సన్ డాక్టర్ ఎం.ఎస్.ఆర్. ఆంజనేయులు, నాగర్‌కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ %డ% సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధన్ మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వర్క్‌షాప్ ప్రారంభ ఉపన్యాసంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు వర్క్‌షాప్ చైర్మన్ డాక్టర్ పి. రాములు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి పరిశోధకులుగా ఎదగాలని,తమ తమ గ్రామాల్లోని ప్రత్యేక అంశాలపై అవగాహన పెంపొందించు కోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి స్వగ్రామ చరిత్రపై పరిశోధన చేసి పుస్తక రచనకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మంచి పనులు చేస్తుంటే ఎన్నో అవరోధాలు ఎదురైనా, వాటిని అధిగమిస్తూ ముందుకు సాగితే విజయాన్ని సాధించడం ఖాయం అని అన్నారు. ముఖ్య అతిథి, రిసోర్స్ పర్సన్ డాక్టర్ ఎం.ఎస్.ఆర్. ఆంజనేయులు మాట్లాడుతూ మన దేశంలో కుటుంబ వ్యవస్థ పునాదులు ఇప్పటికీ బలమైనవే అని విశ్వాసం వ్యక్తం చేశారు. నేటి తరం యువత భారతీయ సాంస్కృతిక వారసత్వం, సాంప్రదాయ జ్ఞానం, స్థిరమైన జీవన పద్ధతులపై అవగాహన పెంపొందించు కోవాలని సూచించారు. విద్యార్థులు నాణ్యమైన విద్యను గ్రహించాలని,ప్రకృతిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని పేర్కొని ఆన్లైన్ లో గూగుల్ ఫారం ద్వారా క్విజ్ నిర్వహించి బహుమతులు, సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ సుష్మ, లైబ్రేరియన్, వర్క్‌షాప్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, అధ్యాపక బృందంలోని డాక్టర్ నాగరాజు, శివ, డాక్టర్ రాధాకుమారి, వెంకటేష్, రమేష్, ప్రవళిత, మనోజ్ కుమార్, యాదగిరి, ప్రకాష్, రాములు, నరసింహ, స్వప్న, సీనియర్ అసిస్టెంట్ కవిత, ఇతర అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. వర్క్‌షాప్‌లో ప్రత్యక్షంగా 83 మంది, ఆన్‌లైన్‌లో 56 మంది మొత్తం 139 మంది పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపల్, వర్క్‌షాప్ చైర్మన్ డాక్టర్ పి. రాములు తెలిపారు.



# చలిలోనూ వేడెక్కిన పల్లెలు

**కృష్ణ, డిసెంబర్ 12 (జనం సాక్షి):** పంచాయతీ ఎన్నికల ప్రచారాలు పార్టీ నాయకులు జోరుగా చెయడంతో ఆశావాహులు కృష్ణ మండలం వివిధ గ్రామంలోనే కాలోనిలో తిరుగుతున్నారు. వనికించే చలిని సైతం లెక్కచేయకుండా, సర్పంచుగా, వార్డు మెంబర్ గా పోటీ చేసే నాయకులు ఎప్పుడు కనిపించని, వారు గల్లీలో కనిపించేసరికి ఎటు వస్తున్నారు. అని అడిగిన సిగ్గుపడకుండా వారి ఇంటికి వెళ్లి బాగున్నారా..?? అని పలకరిస్తూ ఓట్ల ఓటర్లను పలకరిస్తున్నారు.అదే మా గల్లీలో మోరీలు.. రోడ్లు బాగోలేవు, చూడండి అన్నప్పుడు ఏ నాయకుడు పట్టించుకోలేదు. ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారని పలువురు గుసగుసలాడుతున్నారు. ఒక పక్కన చదువుకున్న యువకులు చదువుకొని గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడే వారికి ఓటేద్దామని తల్లిదండ్రులతో ముచ్చటిస్తున్నారు. ఎవరే



మనుకున్న మాకేంటి మేము గెలవాలంటే సిగ్గు విడిచి ఓట్లు అడుకుందామని పోటీ చేసే వారు, హామీలిస్తు ప్రచారం కొనసాగిస్తున్నారు. ఆశపడ్డ వారికి బంకు పాటు బంగపాటు సర్పంచ్ పదవిపై గురిపెట్టి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని ఎంతో మంది నాయకులు ఆశతో గణేష్ చందాలు, దుర్గామాత విగ్రహాలు, అన్నదానాలు, ఇలా అనేక సేవ కార్యక్రమాలు చేప ట్టారు, రిజర్వేషన్లను కొందరికి కలిసి రాకపోవడంతో వారి ఆశలు పడి ఆశాల అయ్యా యి అయినా ఎంపిటిసిలు, జడ్పీటీసీ రిజర్వేషన్లు కలిసి వస్తాయని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనా ఆశ తో ఉన్న నాయకుడు భవిష్యత్తు ఏంటో వేచి చూడాలి.

# హుస్నాబాద్ మెయిన్ రోడ్డుపై ఆక్రమణలు

### ప్రజల్లో ఆగ్రహావేశాలు

### మున్సిపల్ కమిషనర్ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్

**హుస్నాబాద్ డిసెంబర్ 12 (జనంసాక్షి) :** పట్టణంలోని మెయిన్ రోడ్డుపై అక్రమంగా ఏర్పాటు చేసిన వీధి వ్యాపారులు, షాపుల యజమానుల రౌడీయిజం, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న డబ్బుల వసూళ్లపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రయాణానికి ఆటంకం కలిగించే ఆక్రమణలను నిర్లక్ష్యం చేస్తున్న మున్సిపల్ కమిషనర్‌పై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తారు.

స్థానికుల వివరాల ప్రకారం, మెయిన్ రోడ్డులో కూరగాయలు, పండ్ల వ్యాపారుల పేరుతో షాపు యజమానులు రోడ్లపైనే స్టాళ్లు పెట్టిస్తున్నారని, ప్రతిరోజూ వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కారణంగా రోడ్డుపై ట్రాఫిక్ తీవ్రంగా అంతరాయం కలుగుతోందని తెలిపారు. మున్సిపాలిటీ ఒక్కరోజు బయటకు వచ్చి ఆక్రమణలు తొలగించినట్లు నటిస్తుందని, ఆ తర్వాత మళ్లీ వ్యాపారులు రోడ్డుపైనే దుకాణాలు పెట్టుకుంటున్నారని అన్నారు. డ్రైనేజీ పైనే వ్యాపారులు సరుకులు పేర్చడం వల్ల నీటి ప్రవాహం ఆగి దుర్వాసనలు వస్తున్నాయని చెప్పారు. ప్లాస్టిక్ రహిత పట్టణం పేరుతో ప్రచారం చేసినా, దుకాణాల్లో ప్రభుత్వ అనుమతి లేని ప్లాస్టిక్ కవర్లు విచ్చలవిడిగా అమ్ముడవుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫైన్లు మాత్రమే వేసి అసలు నిషేధాన్ని అమలు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు.

**రాజకీయ ఒత్తిడి కారణంగా నిర్లక్ష్యం?**

కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిడితో మున్సిపల్ కమిషనర్ స్పందించడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. హుస్నాబాద్ ప్రజల సమస్యలను పట్టించుకొని, అక్రమంగా రహదారులను ఆక్రమిస్తున్న దుకాణాలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కూడా ప్రజలు సూచించారు. ఆక్రమణలు వెంటనే తొలగించాలని డిమాండ్

**మున్సిపల్ కమిషనర్‌కు చేసిన ప్రధాన విజ్ఞప్తులు**

మెయిన్ రోడ్డుపై అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలు, స్టాళ్లను వెంటనే తొలగించాలి.డ్రైనేజీల పైన ఎలాంటి వస్తువులు పెట్టకుండా కఠినంగా ఆదేశాలు జారీ చేయాలి.అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేసి, అనుమతి లేని కవర్ల విక్రయాన్ని పూర్తిగా ఆపాలి. అన్ని రాజకీయ పార్టీలకు అవగాహన కల్పిస్తామని, మున్సిపల్ కార్యాలయం ముందు భారీ ఆందోళన చేస్తామని,అవసరమైతే నిరాహార దీక్ష చేపడతామని ప్రజలు సోషల్ మీడియా ద్వారా హెచ్చరించారు

# బీఆర్ఎస్ హయాంలో జరిగిన పదేండ్ల అభివృద్ధి

### కాంగ్రెస్ వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధి చూసి ఆలోచన చేసి ఓటు వేయండి : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**హన్వాడ డిసెంబర్ 12(జనంసాక్షి) :** కడవలు పట్టుకొని నీళ్లకు వెళ్లే రోజు నుంచి ఇంటి ముందు నల్లాలు తిప్పితే నీళ్లు వచ్చే పరిస్థితి తీసుకువచ్చాము. కాంగ్రెస్ అమలు చేస్తామని చెప్పిన హామీలు అమలు చేయడం లేదు మిషన్ భగీరథ ద్వారా ఇచ్చినా నాళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇవ్వడం లేదు..కరెంటు ఎప్పుడు వస్తదో..ఎప్పుడు పోతదో రైతులకు తెలియడం లేదు. పాలమూరు ప్రాజెక్ట్ కాలువలు తవ్వితే నీళు వస్తాయి..కానీ తవ్వడం లేదు..రైతులకు నీళ్లు ఇవ్వడం లేదు. ఆపద వస్తే బీఆర్ఎస్ నాయకులూ అందరు కూడా అండగా ఉంటాము..స్థానికంగా అందరు ఉంటారు..వారిని గెలిపించుకుంటే మీకు ఏ అవసరం ఉన్న అందుబాటులో ఉంటారు.



హన్వాడలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరు నమ్మొద్దు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులు కొనసాగించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ కి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. రానున్న ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. బీ ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటే భవిషయతులో గ్రామాలూ అభివృద్ధి అవుతాయని చెప్పారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న , మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ రెహమాన్, హన్వాడ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, మాజీ ఎంపీపీ బాలరాజ్, మాజీ జడ్పీటీసీ నరేందర్ సీనియర్ నాయకులు నెత్తికొప్పుల శ్రీను, నాగన్న, జంబులయ్య, పెంటయ్య, మాధవులు,బసిరెడ్డి, అన్వార్, కృష్ణయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపొందిన అభ్యర్థులను అభినందించిన మంత్రి పొన్నం



**హుస్నాబాద్ డిసెంబర్ 12 జనం సాక్షి:** హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి విడుదల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వారిని శుక్రవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణలో పంచాయతీ ఎన్నికల్లో మొదటి విడతలోగెలుపొందిన వారిని ఈరోజు సన్మానించడం జరిగిందన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలుపొందించాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు న్యాయం చేస్తుందని అన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు మొదటి దశలో మంజూరు చేసిందని అలాగే రెండవ దశలో త్వరలోనే ప్రారంభం అవుతాయని అన్నారు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా ఇంకా ఎవరికైనా రాకపోతే అర్హులకు ఉచిత విద్యుత్ వచ్చేలా చేస్తున్నామన్నారు అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామని రేషన్ కార్డుల కోసం ఇబ్బందులు పడ్డ ప్రజలు ఇప్పుడు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు అలాగే హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించి 173 మంది సర్పంచులకు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ప్లాన్ యాప్ యాక్షన్ బై శిక్షణ ఉంటుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల గురించి పున్నమి విధంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో వివిధ ఎన్‌సిడి విభాగాలను సందర్శించిన ప్రోగ్రాం ఆఫీసర్

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 12 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా ఆసుపత్రిలో శుక్రవారం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మొహమ్మద్ అలీ ఎన్సీడీకి సంబంధించిన వివిధ



విభాగాలను సందర్శిం చారు. ఎన్సిడి క్లినిక్,సర్వైకల్ స్క్రీనింగ్, ఎల్డర్లీ కేర్,మెంటల్ హెల్త్, పాలేటివ్ కేర్ లను సందర్శించి, ప్రజలకు అందిస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేషెంట్లను, వివిధ రికార్డులను పరిశీలించారు.వివిధ గ్రామాల యందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల యందు హోమ్ కేర్ వెహికల్ తప్పనిసరిగా సమయ వేళలు పాటించాలని పాలేటివ్ కేర్ స్టాఫ్ నర్స్ లకు తెలిపారు. జిల్లా ఆస్పత్రికి వచ్చిన ప్రతి పేషెంట్ ను వారికి సరైన ట్రీట్మెంట్ ఇచ్చి అవసరమైతే అడ్మిషన్ చేసుకోవాలని సిబ్బందికి తెలిపారు. అడ్మిట్ అయిన ఐజ నుంచి వచ్చిన పేషెంట్ ను అడిగి తెలుసుకున్నారు. అందుతున్న వైద్యం, సరైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్,వివిధ స్టాఫ్ నర్స్ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఖాతాలో భానుర్ నందిగామ, క్యాసారం

**పటాన్చెరు డిసెంబర్ 12 (జనంసాక్షి) :** పటాన్చెరు మండల పరిధిలోని గ్రామపంచాయతీలు కొన్ని గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం కాగా మరికొన్ని పంచాయితీలు మున్సిపాలిటీగా మారాయి. మిగిలిన మూడు గ్రామపంచాయతీలు అయిన బానూరు నందిగామ కేసారం గ్రామపంచాయతీలకు జరిగిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయ దుందిబి మ్రోగించారు. బానూరు గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తోకల శాంతయ్య1006 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నందిగామ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విక్రం గౌడ్ సమీప బిఆర్ఎస్ అభ్యర్థి పల్లె శ్రీశైలం పైన 252 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. క్యాసారం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సంగీత 27 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.



# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**అమీన్పూర్, డిసెంబర్ 12 (జనం సాక్షి) :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి, పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రపురం భారతి నగర్ లోని విద్యాభారతి హై స్కూల్ లో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. క్రీడల వల్ల ఆరోగ్యం, మానసికోల్లాసం మరింత మెరుగవుతుందన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. ప్రపంచం తో పోటీపడేలా దేశాన్ని తీర్చిదిద్దేలా ప్రధాని నరేంద్ర మోడీ గారు పనిచేస్తున్నారని తెలిపారు. ఇటీవల నేషనల్ స్పోర్ట్స్ పాలసీని కేంద్ర కాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సింధు, సరస్వతి విద్యాపీఠం ప్రాంతీయ కార్యదర్శి పతకమూరి శ్రీనివాస్, పాఠశాల ప్రతినిధులు దామోదర్ రెడ్డి, గాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం



**జడ్చర్ల, డిసెంబర్ 12 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట డాక్ బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం గ్రామానికి చెందిన శ్రీ చంద్ర మౌళీశ్వర స్వామి శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ బృందం సభ్యులు హనుమాన్ చాలీసా పారాయణం, శ్రీ లలిత సహస్రనామ స్తోత్రం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు బృందం సభ్యులు అన్న ప్రసాదం అందజేశారు. ముందుగా శుక్రవారం పురస్కరించుకొని శ్రీ బంగారు మైసమ్మ తల్లికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. పారాయణ బృందం సభ్యులు మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పారాయణ పఠనంతో హనుమంతుని శక్తి, భక్తి వినయాలని గుర్తు చేస్తుందని, ఆధ్యాత్మిక చింతన, మనశ్శాంతి సానుకూల శక్తిని పెంపొందించుకోవడానికి, రామ భక్తిని పెంపొందిస్తుందన్నారు. కార్యక్రమంలో భక్తులు పోల శ్రీనివాసులు అరుణ దంపతులు, పారాయణ బృందం సభ్యులు సునీత, లావణ్య, దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, గుండు చంద్రశేఖర్, విజయ్ కుమార్, యాదగిరి, పారాయణ బృందం, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్‌లో ఎమ్మెల్యే ప్రచారం



**మల్దకల్ డిసెంబర్ 12 (జనంసాక్షి)**స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మల్దకల్ మండల కేంద్రంలోని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బలపరిచిన గ్రామసర్పంచ్ అభ్యర్థి పద్మావతి వెంకటన్న మద్దతుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే నేను బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి మల్దకల్ మండల అభివృద్ధికి కృషి చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వానికి తో భాగస్వాములై గద్వాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్,మాజీ ఎంపీపీ రాజారెడ్డి,మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, సత్యారెడ్డి,నరేందర్, మధు యాకోబు,ప్రభాకర్,వెంకటన్న పరుశరాముడు, తిమ్మరాజు, లక్ష్మన్న,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిల చీకటి ఒప్పందం

## ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల, డిసెంబర్ 12 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి లు చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ తొలి విడత ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సింగిల్ గా పోటీ చేశారని అయితే బిఆర్ఎస్, బిజెపి పార్టీలు లోపాయకారిగా ఒకటై పోటీ చేశాయని, రాజాపూర్ మండలం తన సొంత గ్రామం రంగారెడ్డి గూడలో బిజెపి అభ్యర్థి గెలవడానికి ఎమ్మెల్యేగా తన ఓటమి అంటూ బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని తప్పు పట్టారు.రంగారెడ్డిగూడలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి కేవలం 13 ఓట్లు మాత్రమే వచ్చాయని గుర్తు చేసారు. గతంలో లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సమయంలో ఆయన సొంత గ్రామం ఆవంచలో బీఆర్ఎస్ అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ 560 ఓట్ల మెజారిటీతో గెలుపొందలేదా? అని ప్రశ్నించారు. అలాగే లక్ష్మారెడ్డి మంత్రిగా కొనసాగుతున్న సమయంలో కావేరమ్మపేట సర్పంచ్ గా బుక్క వెంకటేశం గెలిచారని గుర్తు చేశారు. రంగారెడ్డి గూడ తన సొంత గ్రామం అని అక్కడ ఎవరు గెలిచిన వారు తన వాళ్లేనని, ప్రస్తుతం రంగారెడ్డి గూడలో సర్పంచ్ గా గెలిచిన ఆనంద్ (రేవతి) గతంలో సర్పంచ్ గా, ఎంపీటీసీ గా 2 సార్లు పోటీ చేసి ఓడిపోయారని ఆ సానుభూతి కూడా ఈ ఎన్నికల్లో పని చేసిందని, రంగారెడ్డి గూడ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీని అక్కడి నుంచి తొలగిస్తానని తాను రెండేళ్ల కిందట గ్రామ ప్రజలకు మాట ఇచ్చానని, అయితే ఈ అంశం కోర్టులో ఉన్న కారణంగా ఆ వాగ్దానాన్ని ఇప్పటికీ నెరవేర్చలేకపోయానని, ఈ అంశం గురించి కూడా రంగారెడ్డిగూడ గ్రామస్తులు తనపై అలిగి ఉండవచ్చునని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరు గెలిచినా వారిని తాను కలుపుకొని పోతానని, కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య ఐక్యత లోపించిన కారణంగా తొలి విడత ఎన్నికల్లో కొన్ని పంచాయితీలను కోల్పోయిన విషయాన్ని పార్టీ నేతలు గుర్తించాలని కోరారు. ఇప్పటికైనా కలహాలు మానుకొని అందరూ మరోసారి కలిసి కూర్చుని మాట్లాడుకొని ఐక్యంగా 2వ,3 వ విడత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారని అభిప్రాయపడ్డారు.

# అమీన్పూర్ వార్డుల ప్రకటనపై పునర్ పరిశీలన చేయాలి

## డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డికి వినతి పత్రం




**అమీన్పూర్, డిసెంబర్ 12 (జనం సాక్షి) :** ఇటీవల జిహెచ్ఎంసి లో కలిపిన అమీన్పూర్ లో కార్పొరేటర్ వార్డుల ప్రకటనపై పునర్ పరిశీలన చేయాలని భజన నాయకుడు ఆదెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం భాజపా ఆధ్వర్యంలో అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డికి అభ్యంతరాలను తెలియజేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు లక్ష ఓట్లు ఉన్న అమీన్పూర్ ను ఒకే వార్డుగా ప్రకటించడం సరికాదన్నారు. అమీన్పూర్ ఓటర్లను పరిగణలోకి తీసుకొని నాలుగు వార్డులుగా విభజించాలని జిహెచ్ఎంసి ఉన్నత అధికారులకు తెలియజేయాలని కోరారు. లేనిపక్షంలో భాజపా ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసనలు తెలపడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజు, జిల్లా నాయకులు అగారెడ్డి. అమీన్పూర్ టౌన్ వన్ అధ్యక్షుడు అనిల్ చారి. అమీన్పూర్ ఉపాధ్యక్షుడు రాజేందర్ గౌడ్. నాయకులు సముద్రాల రాకేష్. కల్వకుంట్ల రాకేష్. భాజపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం

## రైతుల ఇబ్బందులు పెరుగుతున్నాయని ఆరోపించిన బీఆర్ఎస్ నాయకుడు మల్లికార్జున రెడ్డి



**హుస్నాబాద్, డిసెంబర్ 12 (జనంసాక్షి)** హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి పరిశీలించారు. కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన మండిపడ్డారు. రైతులు ఎన్నో నెలల పాటు శ్రమించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే, కొనుగోళ్లు నెమ్మదిగా సాగడం వల్ల రోజులు తరబడి కొనుగోలు కేంద్రాల్లోనే గడపాల్సి వస్తోందని అన్నారు. తేమ శాతం, తరుగు పేరిట అధికారులు అదనపు కిలోలు కంటాలు పెడుతుండడం కూడా రైతులపై భారంగా మారిందని తెలిపారు.

**మిల్లర్ల దోపిడీపై తీవ్ర విమర్శలు**

మిల్లర్లు తరుగు పేరిట ఇష్టారాజ్యంగా ధాన్యం కట్ చేస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారని, ఈ దోపిడీని అడ్డుకునే దమ్ము ప్రభుత్వానికి లేదని మల్లికార్జున రెడ్డి విమర్శించారు. బస్తాపై 40 కిలోల బరువుకి 43 కిలోలు కంటా పెట్టిస్తున్నా, మిల్లర్లు “మాకు అవుటర్ రాదు”, “స్టాక్ పెట్టుకునే స్థలం లేదు” అంటూ ధాన్యం తీసుకోవడానికి నిరాకరిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రోజులు పాటు నిలిచిపోయి రైతులు అవస్థ పడుతున్నారని చెప్పారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపాటు**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటూ తిరుగుతున్నా, రైతుల కష్టాలను పట్టించుకునే పరిస్థితి లేదని ఆరోపించారు. వెంటనే చర్యలు తీసుకొని రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి స్పందన లేకుంటే బీఆర్ఎస్ రైతుల పక్షాన నిలిచి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జెరిపోతుల లక్ష్మన్, సునీతతో పాటు రైతులు కూడా పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

## మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది

## రెండవ విడత ఎన్నికల ప్రచారంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**నపర్తి బ్యూరో డిసెంబర్ 12 జనంసాక్షి** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపిస్తేనే గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందుతాయని, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు.రెండవ విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వనపర్తి మండల పరిధిలోని,అప్పాయిపల్లి, కీర్యతండా, కాశీంనగర్, కాశీంనగర్ తాండ, చిట్యాల పెద్దగూడెం, దత్తాయిపపల్లి, చందపురం, మెంటేపల్లి, కడుకుంట్ల, కిష్టగిరి, కిష్టగిరి తాండ, పెద్దగూడెం తాండ, నాచ హళ్లి తో పాటు పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి ప్రచారీకి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.డోలు దప్పులతో నృత్యాలు చేస్తూ నుదుటన తిలకం దిద్ది మంగళహారతి ఇస్తూ మహిళలు సైతం ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో మరో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ప్రస్తుతం మూడేళ్లు తాను ఎమ్మెల్యేగా, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా,మల్లు రవి ఎంపీగా ఉంటారని గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులనే అఖండ మెజారిటీతో గెలిపించాలని సూచించారు.పదేళ్ల బిఅరెస్ పాలనలో గ్రామాలలో ఒక్క ఇల్లు ఇవ్వలేదని,ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కేవలం అభివృద్ధి పనుల మాటున అందిన కాడికి దోచుకున్నారే తప్ప గ్రామాలను పట్టించుకోలేదని విమర్శించారు.



నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,మహిళలకు వడ్డీ లేని రుణాలు,మహిళలకు ఆర్టీసీలు ఉచిత ప్రయాణం,మహిళా సమైక్యలకు ఆర్టీసీ బస్సులు కొనుగోలు,మన ఇంటికి ఉపయోగించే ఉచిత విద్యుత్తు,రైతు భరోసా,రైతు రుణమాఫీ, హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు,
రైతులకు రాయితీపై విత్తనాలు యాంత్రిక పనిముట్లు లాంటి అనేక పథకాలు చేపట్టిందని పేర్కొన్నారు.ప్రస్తుతం కొనసాగుతున్న సర్పంచ్ ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలలో పూర్తిస్థాయి అభివృద్ధి కొనసాగుతుందని మీరు గెలిచి వస్తే నేను అభివృద్ధి చేసి చూపిస్తానని, అభ్యర్థులకు సూచించారు.విద్యాపరంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు,వైద్యపరంగా నూతన ఆసుపత్రుల నిర్మాణం,అంతర్గత రోడ్ల నిర్మాణం, విద్యుత్ సమస్యల పరిష్కారం,తాగునీటి సమస్యల పరిష్కారం,గ్రామాలలో మౌలిక వసతుల కల్పన లాంటి అనేక పనులు, చేపడుతున్నామన్నారు.గతంలో నుంచి కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఇతరులను నమ్మి మోసపోకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,ఉమ్మడి జిల్లా డిసిసిబి ఉపాధ్యక్షులు డి. శంకర్ రావు, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి,మాజీ జడ్పిటిసి గొల్ల వెంకటయ్య, సింగిల్ విండో డైరెక్టర్ డి విజయ భాస్కర్ రావు,మాజీ ఉప సర్పంచ్ ఆనంద్ రావు,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిత్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌లను గెలిపించాలి

## జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 (జనం సాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మీద ,పరిపాలన పట్ల అవగాహన లేకపోవడం ద్వారా రాష్ట్రం కుంటుపడుతుందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆరోపించారు. గ్రామపంచాయతీ రెండో విడత సర్పంచి ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి ఇల్లు తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మెదక్ మండలం ఖాజిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నిరుదు దుర్గయ్యను కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఖాజిపల్లి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారని చూపించాలంటే ఇక్కడ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. 6 గ్యారంటీలు, 420 హామీలను ఇవ్వకుండా నమ్మించి ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన వల్ల రాష్ట్ర ప్రజలు ,పల్లెలు ఆగమవుతున్నాయని ఆరోపించారు. కేసీఆర్ 10 ఏళ్ల పరిపాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని రుణమాఫీ చేయలేదన్నారు.అలాగే వృద్ధులకు 4,000 పెన్షన్ ఇస్తామని చెప్పి 24 నెలలు గడిచిన ఇవ్వలేదనీ పేర్కొన్నారు. 24 నెలల్లో వృద్ధులకు ఇవ్వాల్సిన 48 వేల రూపాయలు ప్రతి ఒక్క వృద్ధునికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చినంక ఓట్లు అడగాలనీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎమ్మెల్యే పదవినీ త్యాగం చేసి రాష్ట్ర సాధన కోసం కృషి చేశామని పేర్కొన్నారు. గెలిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచుల తరపున ఉంటూ గ్రామంలో ఉన్న సమస్యల కోసం పాటుపడతామని ఈ సందర్భంగా తెలిపారు. జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో, వచ్చే ఎంపిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి దెబ్బ పెట్టాలని ఓటర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, మెదక్, హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కిష్టయ్య,నాయకులు వెంకట్ రావు, నాగులు, బాలయ్య కిషన్, సిద్ధు, శ్రీకాంత్ యాదగిరి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# హెచ్ఐవి పరీక్షలు

**మల్దకల్ డిసెంబర్ 12 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని ఆయుష్మాన్ ఆయుష్మాన్ మందిర్ లో ఓప్ ఎన్జీవో ఆధ్వర్యంలో శుక్రవారంహెల్త్ క్యాంపు ఆర్గనైజ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమనికి సిహెచ్ఓ వెంకటస్వామి ప్రారంభించారు ఈ క్యాంపు నందు హెచ్ఐవి టెస్ట్ లు చేయడం జరిగింది.ఈ క్యాంపు సిహెచ్ఓవెంకటస్వామి, సూపర్ వైజర్ శ్రీధర్,గద్వాల్ డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ అశోక్ కుమార్,హెల్త్ అసిస్టెంట్ దేవన్న,స్టాఫ్ పాల్గొన్నారు.

# గుంతపల్లి గ్రామ సర్పంచ్‌గా పడమటి అనంత్ రెడ్డి



**కొండాపూర్ డిసెంబర్ 12 (జనం సాక్షి ) :** గుంతపల్లి గ్రామ సర్పంచ్ పదవికి జరిగిన ఎన్నికల్లో యువ నాయకుడు పడమటి అనంతరెడ్డి విజయం సాధించారు. గ్రామాన్ని తన సొంత కుటుంబంగా భావించి గ్రామ ప్రజల కష్టాలను తన కష్టంగా భావించి ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి పేరు పొందిన అనంత్ రెడ్డి ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. గ్రామ అభివృద్ధి పారదర్శక పరిపాలన ప్రజల సమస్యల పరిష్కారం తన ఆలోచనలతో గ్రామ ప్రజల ఆలోచనలతో ముందుకు సాగుతానని ఎన్నికల నిర్వహణ సమయంలో ఇచ్చిన హామీలను ప్రజలు విశ్వసించి తనకు మద్దతుగా నిలిచి సర్పంచ్ బాధ్యతను గ్రామ ప్రజలు తనకు ఇచ్చినందుకు గ్రామ ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నేడే జవహర్ నవోదయ పరీక్ష

## కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు

## జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 (జనం సాక్షి ) :** జిల్లా పరిధిలో 13వ తేదీన నిర్వహించనున్న జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ పరీక్ష – 2026 కోసం మొత్తం 6 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందొబస్త్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు.

పరీక్షా కేంద్రాల వివరాలు

సిద్ధార్థ్ మోడల్ హై స్కూల్, వెంకట్రావునగర్ కాలనీ, మెదక్ (ఏ సెంటర్)

సిద్ధార్థ్ మోడల్ హై స్కూల్, వెంకట్రావునగర్ కాలనీ, మెదక్ (బి సెంటర్)

ప్రభుత్వ బాలికల హై స్కూల్, మెదక్

గీత హై స్కూల్, చిల్డ్రెన్ పార్క్, మెదక్

జడ్‌పిహెచ్ఎస్ బాయ్స్ స్కూల్, ఆర్‌డిఓ కార్యాలయం వెనుక, నర్సాపూర్

మంజీరా విద్యాలయం, ఏ–సెంటర్, రామాయంపేట్

163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు (144 సెక్షన్ విధానం)

పరీక్ష దినం 13–12–2025 ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు, ప్రతి పరీక్షా కేంద్రం చుట్టూ 500 మీటర్ల పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు.

ఈ సెక్షన్ ప్రకారం నిబంధనలు

పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడడం పూర్తిగా నిషేధం.

పరీక్ష కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు మూసివుంచాలి.

శాంతి–భద్రతకు భంగం కలిగించే గుంపులు, సమూహాలు, రద్దీ అనుమతించబడదు.

పై నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రజలు సహకరించాల్సిందిగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు.

# ఓటరు దేవుళ్ళు నన్ను ఆదరిస్తే..

**ఐనూలు గ్రామాన్ని ఏజెన్సీ నూతన మండలంగా ఏర్పాటు**

**బీసీ ఎస్సీ హాస్టలను ఏర్పాటు చేయిస్తా..**

**ఆడబిడ్డ పుడితే 5 వేలు, ఎవరు కాలం చేసిన 5 వేల ఆర్థిక సాయం..**

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వలువాయి తిరుపతయ్య**



**అచ్చంపేట డిసెంబర్ 12 జనం సాక్షి)** మండల పరిధిలోని ఐనూలు గ్రామానికి సర్పంచ్ గా ఓటర్ దేవుళ్ళు కత్తెర గుర్తుకు ఓటు వేసి ఎన్నుకుంటే ఎమ్మెల్యే, మంత్రుల సహకారంతో గ్రామాన్ని తప్పకుండా ఏజెన్సీ నూతన మండలం గా ఏర్పాటు చేయిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వలువాయి తిరుపతి అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఒక మేనిఫెస్టోను ఏర్పాటు చేసుకుని ప్రతి గడపకు వెళ్లి ఓటు వేసి ఆదరించాలని వేడుకుంటున్నారు. సర్పంచిగా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, యాదవులకు పెద్దమ్మ గుడి నిర్మాణానికి సహకరిస్తారని, గ్రామంలో బీసీ, ఎస్సీ హాస్టల్ ఏర్పాటు చేయిస్తానని, పుట్టిన ప్రతి ఆడబిడ్డకు 5 వేల ఆర్థిక సాయంతో పాటు, గ్రామంలో ఎవరు కాలం చేసిన కూడా ఆ కుటుంబానికి 5 వేల సహాయం అందజేస్తానని, డ్రైనేజీ, సిసి రోడ్లు, కోతులు నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతానని అలాగే అన్ని కులదైవాల దేవాలయాలను ఏర్పాటుకు కృషి చేస్తానని, అంతర్గంగా దేవర బండకు బిటి రోడ్డు వేయిస్తానని, మినీ క్రీడ స్థలం వాటర్ ప్లాంట్, గ్రంథాలయ నిర్మాణం ఇలా అనేక అభివృద్ధి పనులు చేపడుతానని పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలను వేడుకుంటున్నాను.

# గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



**మల్దకల్ డిసెంబర్ 12 (జనంసాక్షి)** స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి , పాల్వాయి, మల్లెందొడ్డి, విఠలాపురం, దాసరపల్లి, ఉలిగేపల్లి,నేతువానిపల్లి,మద్దెలబండ, పెద్దతాండ గ్రామాలలో తాను బలపరిచిన సర్పంచి అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే నేను బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి మల్దకల్ మండల అభివృద్ధికి కృషి చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వానికి తో భాగస్వాములై గద్వాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్,మాజీ ఎంపీపీ రాజారెడ్డి,మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ సత్యరెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు సీతారాంరెడ్డి,విక్రమ్ సింహారెడ్డి,మాజీ సర్పంచ్లు శివారెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణన్న,పురుషోత్తంరెడ్డి, నాయకులు అజయ్ , రాధాకృష్ణారెడ్డి,సుధాకర్ గౌడ్, ఎల్లప్ప,కురుమన్న , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు



**గద్వాల టౌన్ డిసెంబర్12 జనంసాక్షి :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సరితా తిరుపతయ్య పార్టీ కార్యాలయం నందు వివిధ మండలాల పరిధిలోని గ్రామాలలో సరిత తిరుపతయ్య సర్పంచులుగా బలపరిచి గెలుపొందినా సర్పంచులకు వార్డు నెంబర్లకు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు మీపై నమ్మకంతో ఇచ్చినా అవకాశాన్ని దుర్వినియోగం చేసుకోకుండా గ్రామ సమస్యలను పరిష్కరించి గ్రామం అభివృద్ధి చెందేలా కృషి చేయాలి అని ఆమె సూచించారు.ఈ సందర్భంగా గెలుపొందినా సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామలా అభివృద్ధి కోసం సర్పంచ్ గా మాకు ఇట్టి అవకాశం కలిపించి మా గెలుపు కొరకు ఎంతో కృషి చేసినా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరితా తిరుపతయ్య కు మా గ్రామ ప్రజలందరి తరఫున ప్రత్యేక ధన్యవాదములు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనే..

**బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు**



**మల్దకల్ డిసెంబర్ 12 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని సర్పంచ్ అభ్యర్థిదామ పద్మావతి వెంకటేష్,మద్దెలబండ బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాంబాబుగెలిపించాలని శుక్రవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు.జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు(మాట్లాడుతూగ్రామల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వా నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని,రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి ఇచ్చింది లేదని అన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, వీధి లైట్లు,వైకుంఠధామాలు ,రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, మరుగుదొడ్లు ఇలా అన్ని కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి జరుగుతున్నాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా సరైన రీతిలో వినియోగించడంలో విఫలమైంది.నిజమైన అభివృద్ధి కావాలంటే బీజేపీకే అవకాశం ఇవ్వాలి,సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండిఅని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అక్కల రమాదేవి,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సమత మధుగౌడ్,మహిళ మోర్చా నాయకులు భారతి, వీరన్నగౌడ్,లక్ష్మీ నారాయణ,తిమ్మప్ప,విఎల్ కుమార్ గౌడ్,వెంకటేష్, తిమ్మప్ప,తిరుమలేష్ ,జయన్నరంగస్వామితదితరులు పాల్గొన్నారు.



# జాడిమల్కాపూర్‌లో సర్పంచ్ అభ్యర్థి ముమ్మర ప్రచారం

**మొగుడంపల్లి, డిసెంబర్ 12 (జనం సాక్షి):** మండల పరిధిలోని జాడిమల్కాపూర్‌లో గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బేగరి రాజు ప్రచారంలో దూసుకుపోతున్నారు. జాడిమల్కాపూర్ గ్రామంలో ఓటర్లలో గులాబీ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బేగరి రాజు గ్రామంలోని ప్రజలతో కలిసి ఉంటూ గ్రామస్తులకు సమస్యలు వస్తే దగ్గరుండి సమస్య పరిష్కరించడంతో గ్రామంలోని మెజార్టీ ప్రజలు బేగరి రాజు వైపు చూస్తున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు. గ్రామంలోని పలువురు యువత, రైతులు, మహిళలు బిఆర్ఎస్ నాయకులు చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రస్తుతం జరుగుతున్న విస్తరణ కార్యక్రమాలు, ప్రజలతో నేరుగా మాట్లాడే విధానం తమను ఆకట్టుకున్నాయని తెలిపారు. ముఖ్యంగా పేదలకు అందించిన గృహాల ఎంపిక, పథకాల అమలు, గ్రామీణ రోడ్ల అభివృద్ధి వంటి అంశాలు గ్రామస్తుల నిర్ణయాల్లో ప్రభావం చూపుతున్నాయి. పార్టీ నాయకులు గ్రామంలో ఇంటింటా తిరిగి ప్రజల సమస్యలు తెలుసు కుంటుండటం, వెంటనే స్పందించడం తో గ్రామ ప్రజలు రాజులు సర్పంచ్ గా గెలిపించడానికి సిద్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన నూతన సర్పంచులు



**గద్వాల టౌన్ డిసెంబర్12 జనంసాక్షి :** శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వివిధ మండలాల పరిధిలోని గ్రామాలలో జరిగిన ఎన్నికలలో సర్పంచులుగా,వార్డు నెంబర్లుగా గెలుపొందిన అభ్యర్థులు గ్రామ ప్రజలను కలుపుకొని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పూల బొకేలు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సర్పంచులుగా గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ ప్రజలు మీపై నమ్మకంతో సర్పంచ్లుగా అవకాశం ఇచ్చారని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా గ్రామంలోని సమస్యలను పరిష్కరించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.గ్రామాలా అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి



**మల్దకల్ డిసెంబర్ 12 (జనంసాక్షి)** సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని బాసు హనుమంతు నాయుడు అన్నారు.శుక్రవారం మండలంతాటికుంట,దాసరపల్లిగ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిల గెలుపు కోరుతూ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి,గత 10 ఏళ్లు కేసీఆర్ చేసిన అభివృద్ధి మళ్ళీ చేసి చూపిస్తామని బాసు హనుమంతు నాయుడు అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు.అందుకే ప్రజల్లో రేవంత్ పాలనపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు.కాంగ్రెస్ నుంచి పోటీలో అభ్యర్థులు ఓట్లు అడగడానికి వెళ్తే గ్యారెంటీలపై నిలదీయాలన్నారు. రైతులు,సాధారణ ప్రజల మద్దతు బీఆర్ఎస్ వైపే ఉందన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు పార్టీ శ్రేణులు వివరించి పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులుశేఖర్ నాయుడు, మధుసూదన్, తిరుమలేష్, అవనిశ్రీ,వీరేష్ గౌడ్, రమేష్,మధు, బడేసాబ్, తిమ్మప్పగౌడ్, నరసింహులు ,రవి, గోవిందు,వెంకటేష్,నరేష్,ఆంజనేయులు,రాజురామ్,రంగన్న,రాజేష్,కిషోర్,భాస్కర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది మన ప్రభుత్వమే : ఎమ్మెల్యే చింత ప్రభాకర్

## ఎన్నికైన నూతన సర్పంచులకు సన్మానం



**సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 12 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బి అర్ ఎస్ ప్రభుత్వమేనని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు శుక్రవారం , సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంగారెడ్డి నియోజకవర్గంలో, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు వార్డు మెంబర్లకు సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బి అర్ ఎస్ ప్రభుత్వమే అధికారం చేపడు తుందని ప్రజలు ఆశీర్వదించి బి ఆర్ఎస్ అధికారం ఇస్తారని అన్నారు తాజాగా ఎన్నికైన నూతన సర్పంచ్ లకు శాలువతో సన్మానించారు ప్రజల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి పని చేసిన విధానమే తిరిగి విజయం సాధించేందుకు దోహదం చేస్తుందని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో తిరిగి ప్రభుత్వాన్ని స్థాపించ న్నున్నామని తెలిపారు. ప్రజల ఆశీర్వాదమే మాకు బలం రానున్నది మన ప్రభుత్వమే అని వారు ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధికి తన పూర్తి మద్దతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఎమ్మెల్యేను కలసిన వెల్టూర్, గిర్మాపూర్, బొబ్బిలి గామ, అనంతసాగర్, ఏటిగాడ్డ సంఘం, ముందేవునిపల్లి, శివన్న గూడెం నూతన సర్పంచులు ప్రతి ఒక్కరూ అద్భుతంగా పనిచేసి బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవడంపై వారిని ఎమ్మెల్యే అభినందించారు కార్యక్రమం లో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సిడిసి చైర్మన్, సేవలు మరువలేనివి

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు
## యూత్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్



**సదాశివపేట డిసెంబర్ 12(జనం సాక్షి) :** స్థానిక సంస్థల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సదాశివపేట మండలంలోని 18 గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ కైవాసం చేసుకోవడం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టిజిఐఐసి నిర్మల జగ్గారెడ్డి సహకారంతో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు సిద్దన్న ల కృషి మరువలేనిదని అన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు శ్రీకాంత్ గౌడ్ లు శుక్రవారం సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, సదాశివపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్నలను కలిసి పూలమాల,శాలువతో సన్మానించారు. మండలంలోని మెజార్టీ పరంగా పంచాయతీలు గెలవడం సంతోషకరమని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, యూత్ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ గౌడ్ లు వ్యక్తం చేశారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు ఎప్పటికప్పుడు వారి రాజకీయ అనుభవంతో సూచనలను అందజేస్తూ, అభ్యర్థుల గెలుపుకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చింటూ, హెూమ్, శరత్, భరత్, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి గెలుపే లక్ష్యంగా కూతురు కోడలు



**నాగల్గిద్ద డిసెంబర్ 12 (జనం సాక్షి) :** మనూరు మండలంలోని మాయి కోడ్ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బిరాధర్ రేవప్ప కోడలు, కూతురు ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కూతురు మాట్లాడుతూ గతంలో తమ తండ్రి ని భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించరాని ఇప్పటికీ ఆ రుణం మర్చిపోలేనని తెలిపారు. ఇప్పటికీ గ్రామ అభివృద్ధి కోసం మా నాన్న నిరంతరం ఆలోచిస్తూ ఉండేవాడని, గ్రామంలోని ప్రతి కుటుంబం క్షేమంగా ఉండాలని అప్పుడప్పుడు కష్టసుఖాల్లో ప్రజలతో నేరుగా పాలుపంచుకుంటారని గుర్తు చేశారు. మాయి కోడ్ లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుంటే ప్రజలు మా కుటుంబం పైన చూపిస్తున్న ఆదరణ, ప్రేమ, అభిమానం జీవితంలో మర్చిపోలేనటువంటి తీపి జ్ఞాపకంలా గుర్తుంచుకుంటానని , గ్రామ అభివృద్ధిలో ఏ శుభకార్యాలు జరిగిన, అభివృద్ధి కార్యక్రమాలు జరిగిన నా వంతు సహకారం ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని తెలిపారు. అందుకోసమే మైకోడ్ గ్రామ ప్రజలు చల్లని దీవెనలతో ఆశీర్వదించి వర్డ్ మెంబర్లను, సర్పంచ్ అభ్యర్థి రేవప్ప కత్తెర గుర్తుకు ఓటేసి గ్రామ అభివృద్ధిలో గ్రామ ప్రజలు పాలుపంచుకుంటారని , ఆదర్శంగా గ్రామాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా మా నాన్న గ్రామ ప్రజల కష్టసుఖాల్లో తోడుంటాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సర్పంచ్ అభ్యర్థి కోడలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# ఇంటింటి ప్రచారం చేపట్టిన అభ్యర్థి జయరాముడు కుటుంబ సభ్యులు

**మల్దకల్ డిసెంబర్ 12 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పావనంపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి టీ జయరాముడు తరఫున భార్య కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నవారికి అవకాశం కల్పించాలని కోరుతూ ఓటర్లను కోరారు. సీసీ రోడ్లు డ్రైనేజీలు బీటీ రోడ్డు సంక్షేమ పథకాలను ప్రభుత్వం ద్వారా అందించిందికు కృషి చేస్తానని ఆయన తెలిపారు. మరొకసారి అవకాశం కల్పించి గ్రామ అభివృద్ధి కోసం పనిచేసే వారికి ఓట్లు వేయాలని కోరుతూ ఉంగరం గుర్తుకే ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం ముమ్మరం



**కౌడిపల్లి డిసెంబర్ 12, (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కౌడిపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం వేగంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ తండా, లింగంపల్లి, కొట్టాల, వెల్మకన్నె, దేవులపల్లి, కూకుట్లపల్లి, ధర్మసాగర్, బూరుగడ్డ, రాజీపేట గ్రామాల్లో పర్యటించి ప్రజలను ముఖాముఖిగా కలిసి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్థులను కోరుతూ, గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయగల నైపుణ్యం కాంగ్రెస్ అభ్యర్థులదేనని స్పష్టం చేశారు. ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను విశ్వసించి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో ప్రజలు, మహిళలు, యువత విస్తృతంగా పాల్గొని పార్టీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించడం ఆయా పార్టీల అభ్యర్థులకు మరింత గుబులు రేపుతోంది.

# నిజాంపూర్ సర్పంచిగా తులసి గెలుపు



**సంగారెడ్డి, డిసెంబర్ 12(జనం సాక్షి) :** సదాశివపేట మండలం నిజాంపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి తులసి నారాయణ గెలుపొందారు. సర్పంచ్ అభ్యర్థికి మద్దతుగా పట్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, పట్ల సంజీవరెడ్డి ,సార కృష్ణ గ్రామ ప్రజలు, వార్డ్ మెంబర్ల సహకారంతో 350 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి తులసి మాట్లాడుతూ గ్రామస్తులకు వార్డు మెంబర్లకు నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. నిజాంపూర్ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# నాడు ఓటమి .. నేడు విజయం



**పాపన్నపేట, డిసెంబర్ 12 (జనంసాక్షి):** పాపన్నపేట గ్రామ సర్పంచ్‌గా లింగంపేట పావని నరేందర్ గౌడ్ గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచారు. గ్రామంలో 14 వార్డులు ఉన్నాయి. నాడు 2013 లో తెలుగుదేశం పార్టీ నుంచి సర్పంచ్ గా పోటీ చేసి ఆమె ఓటమి చెందగా నేడు 2025 లో మళ్ళీ ఈ స్థానం నుండి పోటీ చేసి 600 పై చిలుకు ఓట్ల మెజారిటీ తో ఘన విజయం సాధించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో పాపన్నపేట గ్రామ అభివృద్ధి కీ కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 8 వార్డు నుండి గెలిచిన సద్దాం హుస్సేన్ ను ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు.

## అల్లాదుర్గం మండల గ్రామాల కొత్త సర్పంచులు వీళ్ళే

**అల్లాదుర్గం డిసెంబర్ 12 (జనంసాక్షి) :** డిసెంబర్ 11 వ తేదీ గురువారం జరిగిన మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో అల్లాదుర్గం మండలంలోని గ్రామపంచాయతీలలో గ్రామాల వారీగా విజయం సాధించిన కొత్త సర్పంచులు వీళ్ళే.. 1,మద్దూరి సౌమ్య, గ్రా,అల్లాదుర్గం,2, గందలి రవి, గ్రా,అప్పాజీ పల్లి 3, పాంపాటి వీరప్ప ,గ్రా,బహిరన్ దిబ్బ, 4,మొల్లి మచ్చెందర్, గ్రా, చేవెళ్ల ,5, ముక్కెర శశిధర్ రెడ్డి, గ్రా,చిల్వర్,6,మన్యా నాయక్,గొల్లకుంటతండా,7, శంకర్ నాయక్ ,నడిమి తండా,8, పడిగేశోభ,గ్రా,ముస్లాపూర్9, సాతల్లి గారి నరసింహ రెడ్డి ,గ్రా,రెడ్డిపల్లి,10, సోమిరెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి,గ్రా, వెంకట్రావు పేట్ 11, కోర్పోల్ రమ్య గ్రా, మాందాపూర్ 12,గోపాల్ రెడ్డి గ్రా,రాంపూర్ 13, పాల్య శోభ గ్రా ,సీతా నగర్ 14, కవిత గ్రా,ముప్పారం 15, వంకిడి రేణుక గ్రా, కాయిదం పల్లి16,బచ్చులి హరి కృష్ణ గ్రా,గడి పెద్దపూర్

## ప్రచారంలో ముందంజలో అధికార పార్టీ అభ్యర్థి



**పుల్కల్, డిసెంబర్ 12 (జనం సాక్షి) :** మండల కేంద్రం పుల్కల్ గ్రామానికి చెందిన అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బోయిని మానెమ్మ ప్రచారంలో ముందంజలో ఉన్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బలపరిచిన చిరంజీవి లావణ్య కృష్ణారెడ్డి ప్రచారంలో వెనుకంజలో ఉన్నారు. డబ్బులను చూసి ఓటేయద్దు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే, స్థానికంగా ఉండే అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించుకోవాలంటు ఇంటింటికి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారం చివరి రోజు భాగంగా భారీ సంఖ్యలో ర్యాలీ తీశారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలంటూ ప్రజలను అభ్యర్థించారు. నోటు కోసం ఓటును అమ్ముకో వద్దంటూ ముమ్మరంగా ప్రచారం చేపట్టారు.వందల సంఖ్యల జనాలతో ఆయా సంఘాలను కలుపుకుంటూ భారీ ఎత్తున ర్యాలీ తీశారు.

## బొబ్బిలిగామ సర్పంచ్ ఉమాదేవి మాణిక్ రెడ్డి ఎమ్మెల్యే సన్మానం



**సదాశివపేట డిసెంబర్ 12(జనం సాక్షి) :** మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సదాశివపేట మండలంలోని బొబ్బిలిగామ గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి సవ్వ ఉమాదేవి మాణిక్ రెడ్డి విజయం సాధించగా, శుక్రవారం వారు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలవగా, నూతనంగా గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన సవ్వ ఉమాదేవి మాణిక్ రెడ్డిని శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ అవినీతి రహిత పాలన అందిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి తన వంతు పూర్తి మద్దతు సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నల్లోల్ల కుమార్, గ్రామ ఉపసర్పంచ్ విజేందర్, గ్రామ అధ్యక్షుడు సయ్యద్ మసూద్, వార్డు మెంబర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సహకారంతో వెంకటాపూర్‌ను అభివృద్ధి చేస్తా

### ఎంపీ లార్డ్స్ రూ. 25 లక్షలతో పనులు చేయిస్తా

### వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ బిజెపి అభ్యర్థి మీనా



**మెదక్, డిసెంబర్ 12 (జనంసాక్షి) :** కత్తెర గుర్తుకు ఓటు వేయండి... వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించండి... ఎంపీ రఘునందన్ రావు సహకారంతో వెంకటాపూర్ కు ఎంపీ లార్డ్స్ కింద 25 లక్షలు రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేయిస్తానని వెంకటాపూర్ బిజెపి సర్పంచ్ అభ్యర్థి గంగయ్యోళ్ల మీనా యాదగిరి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం దేవుని వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటరు దగ్గరికి వెళ్లి కత్తెర గుర్తుకే ఓటేసి సర్పంచ్ గా ఆశీర్వదించాలని అభ్యర్థించారు.ఎంపీ రఘునందన్ రావు సహకారంతో ఎంపీ లార్డ్స్ కింద 25 లక్షల రూపాయలు నిధులు తీసుకువచ్చి స్కూల్ నుంచి వెంకటేశ్వర దేవాలయం వరకు మురికి కాలువల నిర్మాణం చేపడతానన్నారు. గ్రామంలో నాలుగు చోట్ల బోర్లు వేసి నీటి సమస్య లేకుండా తీరుస్తానన్నారు. పెండింగ్లో ఉన్న ఆసరా పింఛన్లు ఇప్పిస్తానన్నారు. పోచమ్మ గుడికి గ్రిల్స్ వేయించి సిసి రోడ్డు వేయిస్తానన్నారు. శివాజీ విగ్రహం ఏర్పాటు చేయిస్తానని.... పెద్దమ్మ గుడి నిర్మాణానికి 10 లక్షల రూపాయల మెటీరియల్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

## అభివృద్ధిని చూసి ఆదరించండి.. ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దుతా

### మొదటి ఐదేళ్లలో 40 లక్షలతో సీసీ రోడ్లు,పంచాయతి భవనం

### 3 కోట్లతో ప్యాలవరం వాగుపై వంతెన మంజూరు

### మరో సారి అవకాశం ఇస్తే గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి





**ఝరాసంగం డిసెంబర్ 12(జనం సాక్షి):** గత ఐదేళ్ళ కాలంలో ప్యాలవరం గ్రామ పంచాయతీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మరోసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని జిల్లాలో ఉత్తమ పంచాయతిగా తీర్చిదిద్దుతానని ప్యాలవరం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కిందిదొడ్డి సంజీవమ్మ అన్నారు. 2019 లో మొదటి సారి ప్యాలవరం గ్రామ పంచాయతిగా ఏర్పడి ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో గ్రామ ప్రజలు అవకాశం ఇచ్చి సర్పంచ్గా ఎన్నుకున్నారని అందుకు కృతజ్ఞతగా ఐదేళ్ళు గ్రామ అభివృద్ధితో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. ప్రస్తుతం ఈ పంచాయతీ సర్పంచ్ స్థానం జనరల్ మహిళకు కెటాయించారని నా కోడలు కొల్లూరి నర్మదారాజ్కుమార్ బరిలో ఉన్నారని గ్రామ ప్రజలు గత ఐదేళ్ళలో చేసిన అభివృద్ధిని చూసి ఆదరిస్తే ఉత్తమ గ్రామ పంచాయతిగా తీర్చిదిద్దుతానని ఆమె అన్నారు.

**కోటి పది లక్షల ఉపాధిహామి నిధులతో సీసీ,ఫార్మేషన్ రోడ్లు**

ఉపాధిహామి పథకంలో కోటి పదిలక్షల నిధులతో గ్రామంలోని గల్లిగల్లికి సీసీ రోడ్లు వేయించడం జరిగిందని అలాగే గ్రామస్తులు పొలాలకు వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని గ్రామస్తుల ఇబ్బందులు తొలిగించడానికి పొలాలకు ఫార్మేషన్ రోడ్లు వేయించడం జరిగిందన్నారు.మండలంలోనే ఎక్కువ ఉపాధిహామి నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన గ్రామ పంచాయతి ప్యాలవరం అన్నారు.20 లక్షల నిధులతో కొత్త గ్రామ పంచాయతి భవనం నిర్మించడం జరిగిందన్నారు. ఎస్డీఎఫ్ నిధులతో డ్రైనేజి కాలువలు నిర్మించడం జరిగిందన్నారు. ఇవే కాకుండా ఎంపీ,ఎమ్మెల్సీ కోటాలో 10 లక్షల నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి ఖర్చు చేయడం జరిగిందన్నారు. **స్వంత డబ్బులతో పల్లె ప్రకృతి వనం** గ్రామంలో పిల్లలు ఆడుకోవడానికి,వృద్ధులు కాలక్షేపం చేయడానికి స్వంత డబ్బులతో ఒక ఎకరం ప్రభుత్వ భూమిలో పల్లెప్రకృతి వనం నిర్మించడం జరిగిందన్నారు. పట్టణాలలో ఉండే పార్కులకు మించి ఈ వనంలో 50 రకాల పూల మొక్కలు, బుద్ధుని విగ్రహం,పార్కో ఇంటర్నల్ రోడ్లు,లైటింగ్ ఎంట్రీలో చక్కటి ఆర్చ్ నిర్మించడం జరిగిందన్నారు.3 కోట్ల నిధులతో ప్యాలవరం వాగుపై బ్రిడ్జి మంజూరు వర్షాకాలం వచ్చిందంటే ప్యాలవరం వాగు పొంగి గ్రామ ప్రజలు పడే కష్టాలు వర్ణనాతీతం.

**మరోసారి అవకాశం ఇస్తే గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి**

చిన్న గ్రామ పంచాయతి అయిన ప్యాలవరం పెద్ద గ్రామ పంచాయతీలతో పోటిపడి మరి అభివృద్ధి చేసుకున్నామని మరో సారి అవకాశం ఇచ్చి మా కోడలు కొల్లూరి నర్మదా రాణి రాజకుమార్ ను ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే ఆమె వెంట ఉండి గ్రామ సమగ్రాభవృద్ధికి కృషి చేస్తానన్నారు.ఈ ఐదేళ్ళ కాలంలో గ్రామంలో ఉన్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానన్నారు.బొప్పన్పల్లి నుండి ప్యాలవరం మీదుగా ఈదులపల్లి వరకు మంజూరైన బీటీ రోడ్డు రద్దైన కారణంగా తిరిగి మంజూరు చేయిస్తానన్నారు.

## సర్పంచ్‌గా గెలిపించండి... దగ్గరుండి పనులు చేయిస్తా

### పోతంశెట్టిపల్లి గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి



**మెదక్ డిసెంబర్ 12 (జనం సాక్షి):** కత్తెర గుర్తుకు ఓటు వేయండి... సర్పంచుగా గెలిపించండి... దగ్గరుండి పనులు చేయిస్తానని పోతంశెట్టిపల్లి గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి గాండ్ల యాదగిరి వేడుకున్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో సర్పంచి అభ్యర్థి గాండ్ల యాదగిరి తో పాటు మాజీ సర్పంచ్ గడ్డమీది నాగరాణి భర్త నర్సింలు, ముదిరాజ్ సంఘం నాయకులు గడ్డమీది మహేష్, పోచయ్య, గడ్డమీద శీను లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటరు దగ్గరికి వెళ్లి కత్తెర గుర్తుకే ఓటేసి సర్పంచ్ గా ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి గాండ్ల యాదగిరి మాట్లాడుతూ కత్తెర గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే ప్రజా బలంతో ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని నిధులను మంజూరు చేయించి అభివృద్ధి చేయిస్తానన్నారు. ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అందేలా చూస్తానన్నారు. ఈ సందర్భంగా గడ్డమీది నరసింహులు మాట్లాడుతూ గతంలో చేసిన అభివృద్ధి పనులు చూపిస్తూ ఓట్లు అడుగుతున్నామని... ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. కత్తెర గుర్తుకే ఓటు వేసి గాండ్ల యాదగిరి ని సర్పంచ్ గా గెలిపించాలని ప్రజలను కోరారు.

## సర్పంచ్ అభ్యర్థి రుద్ర గాయత్రీకి బ్రహ్మరథం

### ఆటపాటలతో వినూత్న ప్రచారం చేసిన మహిళలు

### పార్టీలకు అతీతంగా గాయత్రికి ఆదరణ

### చివరి రోజు గ్రామంలో ముమ్మర ప్రచారం



**సంగారెడ్డి, డిసెంబర్ 12( జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రుద్ర గాయత్రీ కి గ్రామస్తులు బ్రహ్మరథం పడుతున్నారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని చిన్న చేల్మెడ గ్రామంలో పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రుద్ర గాయత్రి – కృష్ణ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారం చివరి రోజు గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో ఆటపాటలతో రుద్ర గాయత్రి కి ఓటు వేయాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి మహిళలకు బొట్టుపెట్టి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో గ్రామానికి అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా తనకు తోచిన విధంగా సహాయం చేయడం జరిగిందన్నారు. తనను సర్పంచి అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపిస్తే మండలంలోని చిన్న చల్మెడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కోరారు. ప్రచారంలో నాయకులు రుద్ర కృష్ణ తో పాటు మహిళలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# సొంత నిధులతో తాగు నీటి సౌకర్యం కల్పించిన భాష బోయిన చంద్రశేఖర్ గెలిపించండి



**తూప్రాన్ డిసెంబర్ 12( జనం సాక్షి):** కోనాయిపల్లి గ్రామానికి గత ఏడు సంవత్సరాలుగా సొంత నిధులతో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నానని వాటర్ మెన్ కు ప్రతి నెల జీతం తానే ఇస్తున్నానని నిస్వార్థ సేవ చేస్తున్న భాష బోయిన చంద్రశేఖర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామానికి మరింత అభివృద్ధి చేస్తారని కత్తెర గుర్తుకు ఓటు వేయాలని తూప్రాన్ పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి తెలిపారు. కోయినపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఏడు సంవత్సరాలుగా తన సొంత నిధులతో తాగునీటి సౌకర్యం కల్పించాడని అన్నారు. కోనాయిపల్లి గ్రామానికి గత ఏడు సంవత్సరాలుగా నిస్వార్థంగా తన సొంత నిధులతో తాగునీటి సౌకర్యం చేశానని దేవాలయాలకు తన సొంత నిధులతో నిర్మాణం చేశానని తనను సర్పంచిగా గెలిపిస్తే వారం రోజులలో కాలేజీ విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తానని కోనాయిపల్లి సర్పంచ్ అభ్యర్థి బా శ బోయిన చంద్రశేఖర్ తెలిపారు. గతంలో మా వదిన ప్రభావతి సర్పంచ్ గా అనేక అభివృద్ధి పనులు చేశామని తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించారని గ్రామంలో ఏ సమస్యలను ముందుండి పరిష్కరిస్తానని ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానని తన ఖాళీ స్థలంలో ఇల్లు నిర్మించుకుని ఇక్కడే ఉంటానని అన్నారు. గత ఏడు సంవత్సరాలు నుండి తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశానని నమ్మకపల్లి ధర్మరాజు పల్లి ఏర్పాటు చేస్తానని అన్నారు తాగునీటి సమస్యను పరిష్కరించానని తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రభుత్వం నుంచి వచ్చే పెన్షన్లు, పక్క ఇల్లు రుణాలు , ఎలాంటి పక్షపాతం లేకుండా ఇప్పిస్తానని అన్నారు. కోనాయపల్లి గ్రామ యువత తన వెంట ఉన్నారని వారి అండ దండలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రతి వీధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిమెంట్ రోడ్లు కమ్యూనిటీ హాల్ నిర్మాణాలను చేస్తానని అన్నారు . గ్రామానికి ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంది పరిష్కరించడానికి కృషి చేస్తానని తన వదిన సర్పంచ్ హాయంలో జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీగా రాష్ట్ర ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు అందుకున్నామని అది గ్రామస్తుల కృషితోనే సాధ్యమైందని సర్పంచ్ గా గెలిపిస్తే మరింత ఉత్సాహంతో పని చేస్తానని అన్నారు.

# ప్రజల పక్షాన పోరాడే భాస్కర్ రెడ్డిని గెలిపించండి

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
### సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం సిపిఐ ప్రచారం



పూజ

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 12 :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే కత్తుల భాస్కర్ రెడ్డికే ప్రజలు పట్టం కట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. శుక్రవారం చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కత్తుల భాస్కర్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న త్రాగునీరు, సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం, వీధి దీపాలు కావాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనిచేశారని, గ్రామంలో పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని పూర్తి చేయాలని జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి భవనం పూర్తయినంతవరకు పట్టు వీడకుండా పనిచేశారని, కడవేరు వంతెన నిర్మాణం చేపట్టాలని అధికారులకు వినతిపత్రాలు ఆందోళనలు నిర్వహించి స్పందన లేకపోవడంతో గాడిదకు వినతిపత్రం ఇవ్వడానికి కారణంగా అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి స్పందించి 24 గంటల్లోపు భూమి పూజ చేశారని తెలిపారు. గ్రామపంచాయతీలో అక్రమాలకు గురైన రూ. 2.43,192 లక్షల నిధులపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసి విచారణ చేయించి అక్రమనకు గురైన నిధులను రికవరీ చేపించారని, పోతిరెడ్డిపల్లి గ్రామం మీదుగా సిద్దిపేట డిపో నుండి వెళ్లే బస్సు సౌకర్యాన్ని కల్పించడం కోసం కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఈరి భూమయ్య కుడిక్యాల బాల్ మోహన్, నంగి కనకయ్య, నంగి సత్తయ్య, జింకల బాలమల్లు, రాజు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూరు శాతం ఓటింగ్లో ప్రజలు పాల్గొనాలి

### ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలి
### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 (జనం సాక్షి):** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 14వ తేదీన జరగనున్న 2వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు ఎన్నికల సామాగ్రిని కేటాయించిన ప్రకారం ప్రణాళికాబద్ధంగా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మెదక్ కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నూరు శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రజలు ఓటింగ్ లో పాల్గొనాలని తెలిపారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 13వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా సమైక్యగా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కోనాయిపల్లి గ్రామానికి సేవ చేయడానికి వచ్చా దీవించండి

### కోనాయిపల్లి సర్పంచ్ అభ్యర్థి మన్నే కళ్యాణ్

**తూప్రాన్ డిసెంబర్ 12( జనం సాక్షి):** కోనాయిపల్లి గ్రామానికి సేవ చేయడానికి వచ్చానని ఆశీర్వదిస్తే సేవ చేస్తానని కోనాయ పల్లి సర్పంచ్ అభ్యర్థి మన్నే కళ్యాణ్ తెలిపారు గ్రామ ప్రజల సహకారంతో తన సొంత నిధులతో అభివృద్ధి పనులు చేశానని తనను సర్పంచ్ గా గెలిపిస్తే మరింత ఉత్సాహంతో గ్రామ అభివృద్ధి చేస్తానని కళ్యాణ్ తెలిపారు. యువకునిగా గ్రామ అభివృద్ధి కోసం ఎల్లమ్మ గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేశానని గ్రామంలో సిమెంట్ కుర్చీలు ఎల్లమ్మ గుడి పునర్నిర్మాణయానికి ఆర్థిక సహాయం చేశానని ఆడపిల్లల పెళ్ళికి పుస్తె పుస్తె మట్టలు ఇచ్చానని,సర్పంచ్ గా గెలిపిస్తే మరింత ఉత్సాహంతో అభివృద్ధి పనులు చేస్తానని కోనాయిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మన్నే కళ్యాణ్ తెలిపారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తా నని అన్నారు. గ్రామంలో సిమెంట్ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేస్తానని అన్నారు. ఉప సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు పనిచేశానని గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని మెడికల్ క్యాంపులు నిర్వహిస్తానని అన్నారు. కమ్యూనిటీ హాల్ యువతకు క్రీడ సామాగ్రి ఇప్పిస్తానని అన్నారు. రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు యంజాల సుధాకర్ రెడ్డి మన్నె కళ్యాణ్ ను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని తాము అండగా ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.మండల వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి మాట్లాడుతూ మన్నే కళ్యాణ్ గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు .

# ర్యాలమడుగు గ్రామ అభివృద్ధి ధ్యేయం

### మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా



**మెదక్, డిసెంబర్ 12 (జనం సాక్షి):** గ్రామ ప్రజలు నాకు అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపిస్తే ర్యాలమడుగు గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని ర్యాలమడుగు గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి బోయిని ఆంజనేయులు అన్నారు. మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... గ్రామానికి ఇచ్చిన మాటను నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిలబెట్టుకుంట అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. మేము గత ఐదు సంవత్సరాల్లో అనేక పనులు గ్రామానికి చేశామన్నారు. గత కొన్ని సంవత్సరాలు గ్రామానికి ఎన్నో వ్యక్తిగత సేవలు అందించానని కొనియాడారు. యువతకు అండగా ఉంటూ ఎంతో స్ఫూర్తినిస్తూ యువతలో చైతన్యం తీసుకొచ్చాను అని తెలిపారు. ఇప్పుడు ఒక్కసారి నాకు సర్పంచ్ గా గెలిపిస్తే మా ఎమ్మెల్యే రోహిత్ రావు సాకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అన్నారు. ఒక్కసారి నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే మీకు ఐదు సంవత్సరాలు రుణపడి ఉంటానని అన్నారు. ప్రతి ఒక్కరు తనకు సహకరించి వారి అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడు పడతానని వారన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్య పరుస్తానని తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటు వేసి సర్పంచ్గా భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థి కోరారు.

# కులాలకు అతీతంగా గ్రామాభివృద్ధి లక్ష్యం

### కత్తెర గుర్తుకే ఓటెయ్యండి : అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి వెంకట్ గౌడ్



**మెదక్, డిసెంబర్ 12 (జనం సాక్షి):** కులాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా... సీఎం రేవంత్ రెడ్డి... నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో అందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తానని అప్పాజిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నాయిని గజినీ వెంకట్ గౌడ్ అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం అప్పాజీ పల్లి గ్రామంలో శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి మరోసారి అవకాశం కల్పించండి... అంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి కమాన్ వద్ద నాయిని గజిని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ అప్పాజిపల్లి తొలి గ్రామ సర్పంచిగా తన భార్య నాయిని సునీత వెంకట్ గౌడ్ గ్రామంలోని గల్లి గల్లి సిసి రోడ్లు, మురికి కాలువ నిర్మాణం చేసినట్టు తెలిపారు. ఈసారి కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే గ్రామంలోని దేవాలయాల నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని సునీత వెంకట్ గౌడ్, పాషా ఖాద్రీ, నాయిని నాగభూషణం గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వీరేశం, ముదిరాజ్ సంఘం నాయకులు భాగేశ, శేకులు, కిషన్, మహిళా నాయకురాలు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.